

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 09, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో

మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాఠశాలలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఎప్పటిలాగే జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లాలో జ్వరాలు ప్రత్యేకించి టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి వహించేలా అవగాహన కల్పించాలని, రక్షిత మంచినీరు తాగే విధంగా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, పరిశుభ్రత గురించి పంచాయతీరాజ్ శాఖ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో శానిటేషన్ నిరంతరం నిర్వహించాలని అన్నారు. మండలాలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారి పరిధిలోని విద్యాసంస్థలను సందర్శించాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఇంకా వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులు స్వీకరించాలని, ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని చెప్పారు. ఈనెల 13న జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద బాగా పనిచేసిన ఉద్యోగులను మంత్రుల ద్వారా సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వివిధ శాఖలలో పని చేస్తూ గ్రామ పాలన అధికారులుగా నియమించబడిన వారిని వెంటనే విధుల నుండి విడుదల చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కోరారు. స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, ఇన్చార్జి డిఆర్వో వై.అశోక్ రెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, శ్రీదేవి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం మొత్తం 87 ఫిర్యాదులు రాగా, 55 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చాయి. 32 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి.

# ప్రాదేశిక నియోజకవర్గం వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రాలు

## - ఓటర్ జాబితాను మండల, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ప్రచురిస్తాం

## - జెడ్పి సీఈవో శ్రీనివాసరావు



నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాను, మండల ప్రజా పరిషత్తు కార్యాలయాలు, జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయాలలో ప్రచురించినట్లు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటరు జాబితాలను ఈనెల 6న ప్రచురించిన నేపథ్యంలో సోమవారం అయన తన చాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం మిగతా 3లో



# పాత టౌన్ హాల్ స్థలంలో జిల్లా గ్రంథాలయ నిర్మాణం

## - గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఏ ఆఫీస్ ఖాన్

నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనునైనది. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎంఏ హఫీజ్ ఖాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచనల మేరకు ముఖ్యమంత్రి డిసెంబర్ 24న స్థానిక పాత టౌన్ స్థలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్మించుటకు శంకుస్థాపన చేసినారని జిల్లా కలెక్టర్ అనుమతితో నిర్మించాలని తీర్మానించనైనది. జిల్లా కేంద్ర గ్రంథాలయముతో పాటు, నాగార్జునసాగర్, చందంపేట, మునుగోడు, దేవరకొండ తో పాటు ఇతర గ్రంథాలయ నిర్వహణకు స్థానిక ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేయుటకు తీర్మానించినారు. జిల్లా గ్రంథాలయాలతో పాటు ఇతర గ్రంథాలయాల్లో పనిచేయుచున్న స్వీపర్ చార్జీలు 25 శాతం పెంచుటకు తీర్మానించినారు. జిల్లా గ్రంథాలయ సంస్థలలో పాటు ఇతర గ్రంథాలయంలో పాత పుస్తకాలు రద్దు చేయుటకు సంచాలకుల వారికి ప్రతిపాదన పంపుటకు కూడా తీర్మానించనైనది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన గ్రంథాలయ కార్యదర్శి, జిల్లా విద్యాశాఖ, అడల్ట్ ఎడ్యుకేషన్, పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పి నీళ్లతో తుంగతుర్తి సస్యశ్యామలం

తిరుమలగిరి మేజర్ న్యూస్ : ఎస్ఆర్ఎస్పి నీళ్లను విడుదలతో తుంగతుర్తి నియోజికవర్గం సస్యాశ్యామలం అవుతుందని తుంగతుర్తి ఎమ్మేల్యే మందుల సామేల్ అన్నారు.సోమవారం కొడకండ్ల మండలంలోని భయన్న వాగు వద్ద ఎస్సారెస్పి గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. అనంతరం పసుపు కుంకుమ ,పూలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్పి నీళ్లు విడుదల చేయడంలో కొంత ఆలస్యం జరిగిన ప్రకృతి అనుకూలించి భారీ వర్షలు కురవడంతో రైతులకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. ఎస్సారెస్పీ నీళ్ల ద్వారా తుంగతుర్తి నియోజకవర్గంలోని 420 చెరువులు నిండి ,94,381 ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నమని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 520 చెరువులు నిండడంతో పాటు రెండు లక్షల ఎకరలకు సాగు నీరు అందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. 1956లో కట్టిన నాగార్జున సాగర్ ఇప్పటివరకు చెక్కుచెదరలేదని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఉన్న మూసి రిజర్వాయర్ నేటికి చెక్కు చెదరలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం 9 సంవత్సరాలలో కుప్ప కూలిపోయిందని ఎద్దేవ చేశారు. కుప్ప కూలిన కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగించిందని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేస్తూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అన్నారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా ఏబిసిడి వర్గీకరణ, కులగణన చేసిన మొట్టమొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. హైదరాబాద్ నగరంలోని మూసిని 7 వేల కోట్లతో సుందరీకరణ చేస్తున్నామని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని 1800 కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. తిరుమలగిరి మండలానికి జూనియర్ కాలేజీ, ఇంటిగ్రెటెడ్ స్కూల్ తీసుకవచ్చామని నాగారం, అడ్డగూడూరు మండలాల్లో ఎమ్మార్వో, ఎంపిడిఓ నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా యూరియాను సరఫరా చేయడం లేదని అందులో భాగంగా రామగుండం ఫ్యాక్టరీని నిలిపివేశారని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూరియా కొరత లేకుండా కృషి చేస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులందరికి యూరియా అందిస్తామని అన్నారు. ఎస్సారెస్పీ నీళ్ల విడుదలకు సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ, డిఈ నవీన్‌కుమార్, ఏఈ చందు, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య www.suryaa.com



# ఉపాధ్యాయులకు సన్మానం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ సేవా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం మండలంలోని మేడారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులైన నవ్య, సత్యనారాయణ, కవిత, శ్రీనివాస్, భాస్కర్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, ఊటుకూరి నటరాజు, పుల్లయ్య, కోటేశ్వరరావు,నీలా రాంమ్మూర్తి, చెరుకు రాము పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న



వెంకటరమణ రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులుగా ఎంపిక కావడం జరిగింది. సోమవారం బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ వెంకటరమణను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం చక్కటి ప్రణాళికలతో ముందుకు తీసుకుని వెళ్తున్న అధ్యాపకులైన వెంకటరమణ భవిష్యత్తులో మరిన్న జాతీయస్థాయి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీలకర్ర రామ స్వామి, రమావత్ అశోక్, రాంసైదులు, నాగార్జున, షేక్ నాగుల్‌మీరా, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





**నేరడుగొమ్ము :** నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అజ్మీరా కోటేష్ నాయక్‌ను సోమవారం స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రిన్సిపాల్ కొర్ర శిరీష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. గత 15 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్న కోటేష్‌నాయక్ వేలాది మంది విద్యార్థులకు మంచి విద్యను అందించారు. బోధనలో చూపిన ప్రతిభతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కృషి చేసి అందరి ప్రశంసలు పొందారు. కోటేష్‌నాయక్ కృషి మా అందరికీ ఆదర్శం. ఆయన వంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు మరింతగా ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లాలు నాయక్, ఆంజనేయులు, గణేష్, చందు, రాజ్యాలత, రెహానా బేగం, శ్రీను నాయక్, శంకరయ్య, రఘు, విజయవాణి, పరమేశ్వరి, మధులత, భార్గవి, పరమేష్, శేఖర్, శ్రావణ్ కుమార్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మండల కేంద్రంలోని ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని



మండల ప్రజా పరిషత్ కార్యలయం ఎంపిడిఓ బి సందీప్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాద్యాయ పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డిఓ వెల్మ శేఖర్ రెడ్డి , మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావు హజరయ్యారు. మండల వ్యాప్తంగా నాలుగు కాంప్లేక్స్‌లుగా కొయ్యలగూడెం, చౌటుప్పల్, పంతంగి, నేలపట్ల పాఠశాలలకు సంబంధించిన 28 మందిని ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపిక చేసి అవార్డులు ప్రధానం చేశారు. ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికైనవారు హేచ్ స్మిత, పి కవిత, సిహెచ్ బాలకృష్ణ, కే సరస్వతి, పి వనిత జ్యోతి, పి కరుణాశ్రీ, ఎన్ దేవకమ్మ, జె సునిత, ఎం గీతారాణి, ఎం శోభరాణి, డి జనార్థన్ రెడ్డి, పి నాగలక్ష్మి, డి యాదయ్య, సిహెచ్ పద్మ, పి రమేష్ రెడ్డి, ఈ అరుణ లత, ఆర్ తేజశ్విని, బి సునిత, ఎండి ఖాజ, ఏకె రమాదేవి, బి రాంరెడ్డి, ఎ అనిత, పి అన్నపూర్ణ, ఎల్.ప్రభావతి, సిహెచ్ కవిత, వై ప్రశాంతి, జి వెంకటేశం, ఎన్ శోభ లను ఎంపిక చేసి సోమవారం ఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, ఎంఈఓ గురువారావు, ఎంపిడిఓ సందీప్ చేతుల మీదుగా అవార్డులను అందించారు. ఈ సందర్బంగా ఆర్‌డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు, విద్యా అభివృద్దికి చేపడుతున్న పల్లె నిద్ర, వసతి గృహ నిద్ర కార్యక్రమాలు విద్యాభివృద్దికి ఎంతో దోహదపడుతుందని దీనిని ఆదర్శంగా తీసుకోని ఉపాద్యాయులందరు విద్యాభివృద్దికి విశేష కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లేక్స్ ప్రధానోపాద్యయులు, యుటిఎఫ్, తెలంగాణ ప్రాంతీయ ఉపాద్యాయ సంఘం, టీటియు యూనియన్, డిటిఎఫ్, తదితర ఉపాద్యాయ సంఘాల నాయకులు పాల్గోన్నారు.

## సామాన్యుని సైతం పోరాటాల ద్వారా శక్తివంతులుగా మార్చింది ఎర్రజెండా

### – మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రాంతంలో భూమి లేనటువంటి పేదలకు భూమి దక్కాలని జరిగిన భూ పోరాటంలో సామాన్యుని సైతం శక్తివంతులుగా మార్చిన్నటువంటి గొప్ప జెండా ఎర్రజెండా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాములు నాయక్ స్తూప ఆవిష్కరణ సభలో వారు పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వపల్లి, యాద్గార్పల్లి, ఊట్లపల్లి, ప్రాంతాలలో జరిగినటువంటి భూ పోరాటాలలో పేదవాడికి అండగా నాడు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటాలలో పెద్ద ఎత్తున పాల్గొని బూర్జువాలకు భయపడకుండా వారు గ్రామ బహిష్కరణ చేసిన, మంచి నీటికి రానించకపోయినా, ఎన్ని ఇబ్బందులకు గురించేసిన పెత్తందారులకు వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటాలలో పాల్గొని పేదవారికి హక్కులు సాధించి పెట్టినటువంటి గొప్ప నాయకుడు రాములు నాయకని వారు కొనియాడారు. నేటి కార్పొరేట్ రాజకీయాలలో స్వార్థం కోసం పూటకో పార్టీ మారుస్తున్నటువంటి నేటి రోజులలో తాను చనిపోయేంతవరకు సిపిఎం పార్టీ నిర్మాణం కోసం, ఎర్రజెండా కోసం పనిచేస్తున్నటువంటి రాములయ్యని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన మార్గం లో నేటి యువతరం ముందుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అమలు కాని హామీలతో ఒకరు కేంద్రంలో మతోన్మాద విధానాలతో ఇంకొకరు పోటీపడి స్వార్థ రాజకీయాలు చేస్తున్నటువంటి నేటి పరిస్థితులలో ప్రజా పోరాటాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. నేటి పాలకులు ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని కానీ సిపిఎం, ఎర్రజెండా, ప్రజా సంక్షేమ ధ్యేయంగా వారి హక్కులను కాపాడుతూ నిరంతరం ప్రజా పోరాట నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, మండల కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, చెవ్వ బిక్షం, బద్దబాక ఆశీర్వాదం, బానోత్ నాగేశ్వరరావు, దిరావత్ రవి నాయక్, మండల వెంకటయ్య, చిన్న వెంకటేశ్వర్లు, ప్రతాప్ సింగ్, రామకృష్ణారావు, మౌలాలి, కోటయ్య, బాలు, గణేష్, దుర్గమ్మ, లక్ష్మి, సైదమ్మ, రాములు నాయక్ సతీమణి పంగి పాల్గొన్నారు.

## యాదాద్రిలో నిత్య పూజల కోలాహలం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### – ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల, మేజర్‌న్యూస్ : కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మునగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియపరిచారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు వద్దు – ఆరోగ్యం, జీవితం ముద్దు అనే అంశం పై ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు జాగ్రత్తతో వ్యవహరించాలని. పేడ మార్గాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత శరీరకంగానూ, మానసికంగాను తీవ్రంగా బలహీన పడిపోతారని. భవిష్యత్తు నాశనం అవుతుందని ఇటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసిన, అమ్మిన, సేవించిన చట్టపరమైన శిక్షలకు గురవుతారని తెలిపారు. కేవలం యువత క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఒక కలగానే మిగిలిపోతుందని అన్నారు. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నంత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ మీ తల్లిదండ్రుల గురించి ఒకసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టూ ముడతాయని యువత గ్రహించాలని అన్నారు.

## చదువుకుందాం రండి – చదువు నేర్పుదాం పదండి

### – ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు



మునగాల, మేజర్‌న్యూస్ : నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంపీడీవో రమేష్ దీని దయాల్ మాట్లాడుతూ నిరక్షరాశులయినా వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దటానికి, చదవటం, వ్రాయటం, నేర్చుకోవడం వలన సమాజంలో మోసపోకుండా ఉంటారని తెలియపరిచారు. అలాగే ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులను గుర్తించి 100 శాతం ప్రాథమిక అక్షరాసులుగా తీర్చిదిద్దడంతో సమాజంలో దూపిడికి గురి కాకుండా, కుటుంబ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు. ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని మండల స్థాయిలో వేగవంతం చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అరుణాకర్, ఆర్పీలు ఉపేందర్, కోటేశ్వరరావు, సిఆర్పీలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వివోఏ పాల్గొన్నారు.

# ప్రచార అస్త్రాలుగా పచ్చని చెట్లు..!

## ప్రాణం ఉన్న చెట్లకు మేకులు కొట్టి యాడ్ ఫ్లెక్సీలు

## చెట్లను అంతం చేసే అధికారం ఎక్కడిది...?

## యాడ్ ఏజెన్సీలపై అధికారులు చర్యలు తీసుకోరా...?

## ఫ్లెక్సీలను తొలగించాలని

## ప్రకృతి ప్రేమికుల డిమాండ్...!




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రకృతి మన జీవితానికి ఆధారం. మనం తీసుకునే గాలి నుండి త్రాగే నీటికి, వేసవిలో చల్లదనానికి వానకాలంలో నీటి నిల్వకు ప్రతి దానికీ చెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని అశోకుడు అనే మహాశయుడు రోడ్లకు ఇరువైపులా పచ్చని చెట్లను నాటాడు. మరి అటువంటి చెట్లను క్షతగాత్రం చేస్తే వన సంరక్షణ చట్టం1980 ప్రకారం చర్యలు ఉండవా.? మర్రిగూడ మండల కేంద్రం నుండి మాల్ వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లకు కొన్ని ప్రైవేటు యాడ్ ఏజెన్సీలు ప్రాణమున్న చెట్లకు మేకులు దింపి వాటికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రకృతి వినాశనానికి తెరలేపుతున్నారు. ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోడ్ల కిరువైపులా మొక్కలు నాటి వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా అధికారుల పర్యవేక్షణలో జరుగుతుంది. ఒక చెట్టుని నరికితే రెండు మొక్కలు నాటాలనేది ప్రాథమిక బాధ్యత. కానీ ఇక్కడ ఏం జరుగుతుంది. చెట్లు కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని ఆక్సిజన్ విడుదల చేస్తాయి. మనిషి జీవనానికి అతి ముఖ్యమైనది ఆక్సిజన్. అలాంటి చెట్లను హింసిస్తే అధికారులు చర్యలు తీసుకోరా.? ప్రభుత్వాలు చెట్ల పెంపకం గురించి వాటిని ఎలా పరిరక్షించాలో పేపర్ల ద్వారా ప్రచార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తున్నాయి. ప్రకృతి మనకు ఇచ్చిన అమూల్యమైన వరం చెట్లు. ఇవి మన శ్వాసకు ఆధారం ప్రాణమున్న చెట్లు ఇక్కడ హింసకు గురవుతున్నాయి. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రభుత్వం విద్యార్థుల చేత నాణ్యత గల సందేశం ఇస్తుంది. అధికారులు దీనిపై వెంటనే స్పందించి చెట్లకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ప్రకృతి ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం చిన్న కాపర్తి గ్రామానికి చెందిన అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు మాట్లాడుతూ ఇరువై సంవత్సరాల క్రితం పేదల ఇండ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్ని రకాల ఆందోళనలు చేసినా ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకపోతే, ప్రజలందరినీ సమీకరించి గుడిసెలు వేయవలసి వస్తోందని హెచ్చరించారు. పదిహేనున్నర ఎకరాల భూమిలో ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక భవనం, పల్లె పకృతి వనం, క్రీడా మైదానంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్‌లకు స్థలం కెటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ కృష్ణా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓలో దృష్టికి ఈ విషయం తీసుకెళ్ళి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ యస్ మండల నాయకులు రంగాపురం భాస్కర్, బిజెపి నాయకులు పాకాల నర్సింహా, కాంగ్రెస్ నాయకులు శిరసు ఇద్దయ్య, సిపిఎం నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, పార్వతమ్మ, ప్రమీల, లోడే విష్ణుమూర్తి, హన్మయ్య పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు సోమవారం నాడు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్(సిఐటియు) యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి, ఈ మేరకు యంపిడిఓ జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మురికి కాలువలు శుభ్రం చేసి, పరిసరాలు పరిశుభ్రంగా చూసే గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలు సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంకాల బాలమ్మ, జంగయ్య, సత్తెమ్మ, యాదయ్య, మల్లేశం, గణేష్, మదు, జయమ్మ,పెర్కా నర్సింహా, సువర్ణ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం తాహసిల్దార్ కృష్ణ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆరూరి ప్రణీత్ మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రానికి గతంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావడంతో అధికారులు దానికి సంబంధించి భూసేకరణ చేసినప్పటికీ స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కళాశాల ఏర్పాటు మరుగున పడిందన్నారు. చిట్యాలలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారని, వెళ్లలేని వారు చదువు మానేసి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శశి కుమార్, రాము, విగ్నేష్ పాల్గొన్నారు.

# ప్రాదేశిక నియోజకవర్గం వారిగా ముసాయిదా పోలింగ్ కేంద్రాలు

*(మొదటిపేజీ తరువాయి)*

నిర్వహించారు. ముసాయిదా జాబితా ప్రకారం నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు 33 జెడ్పిటిసిలు, 33 ఎంపీపీలు ఉన్నాయని, 353 ఎంపీటీసీలు ఉన్నాయని, మొత్తం 1956 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పది లక్షల 73,506 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల పై ఈ నెల 6 నుండి 8 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9న అభ్యంతరాల పరిష్కారం, 10న తుది ఓటరు జాబితాను, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌లలో ప్రచురించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఓటరు జాబితాలో మార్పు చేర్పులు చేసే అధికారం తమకు లేదని, సంబంధిత ఆర్డీవోలు ఈఆర్వోల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 353 ఎంపీటీసీలకు సంబంధించి పూర్తి వివరాలను ముందుగానే తమకు ఇవ్వాలని, ఏ బూతు ఏ గ్రామంలోకి వస్తుందో జాబితా ఇవ్వాలని, ముసాయిదా ఓటరు జాబితా సైతం రాజకీయ పార్టీలకు ఇవ్వాలని కోరారు. కాగా ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, బిజెపి నుండి లింగస్వామి, పి.మోహన్ రెడ్డి, ఎం వెంకటేశం, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్.కే.ఆర్.అన్సారి, ఏ.రవీందర్, బీఎస్పీ నుండి భీమ్ ప్రసాద్, కిరణ్, టిడిపి నుండి మల్లికార్జున్, రఫీ, సిపిఐ నుండి శ్రవణ్ కుమార్, సిపిఐఎం నుండి పి.నర్సిరెడ్డి, డిఎస్‌పి నుండి డి.వంశీ, రాంబాబు తదితరులు ఉన్నారు.

# విద్యార్థి దశ చాలా కీలకమైంది

## కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశ చాలా కీలకమైందని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం బీబీనగర్ మండలం చిన్న రావులపల్లి గ్రామంలో జెడ్పీ హైస్కూల్‌ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్‌లో ఉన్న క్లాసు రూమ్‌లను తిరిగి, ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పే సబ్జెక్టుల పాఠాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్‌లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, 10వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని, ఎంత మంది టీచర్స్ ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూల్‌లో రోజు మధ్యాహ్నం భోజనం బాగుంటుందా, అందరూ ఇక్కడే తింటారా, రోజు మెనూ ప్రకారం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు

## – బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

## – జీఎస్టీ తగ్గింపుతో

## ప్రధాని మోదీకి చిత్రపటానికి పాలాభిషేకం

మునుగోడు, మేజర్‌న్యూస్ : జీఎస్టీ తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య హర్షం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేలా ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని హర్షిస్తూ, సోమవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ కార్యకర్తలు మోదీ చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకులు, ఆహార పదార్థాలపై పన్నును 18 % నుంచి 12 శాతానికి మరియు 5 శాతం నుండి 0% వారీగా పన్ను రేట్లు తగ్గించి,సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించడం ప్రధాని మోదీకి ఘనత దక్కిందన్నారు. అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తున్న నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం సామాన్య ప్రజలకు ఊరట ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మధ్యతరగతి మరియు కూలీ వర్గాలకు ఇది ఎంతగానో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి దిశగా మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజానుకూల నిర్ణయాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మండల కమిటీ సభ్యులు, యువమోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటర్ల ముసాయిదాపై సమావేశంలో పాల్గొన్ని వివిధ పార్టీల నేతలు



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః ఎంపిటిసి, జడ్‌పిటిసి ప్రాదేశిక నియోజక వర్గం ముసాయిదా, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఉమేష్ చారి మండలంలోని వివిధ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం పెట్టిన అనంతరం వచ్చిన వారు ఎలాంటి సందేహాలు లేకుండా ఎలాంటి తప్పులు లేవని తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుధాకర్, జెర్రిపోతుల భరత్ గౌడ్, చింతపల్లి బయన్న, పెద్దులు, పుల్లంల వెంకట్ గౌడ్, మల్లేష్ యాదవ్, శివకృష్ణ, మేడబోయిన అశోక్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ ః** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో



లావణ్య ఎంపిటిసి, జడ్‌పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల అభ్యంతరాల స్వీకరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ శౌరిరెడ్డి, టైపిస్ట్ మణి,సాయిలక్ష్మి,సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మునుగోడు మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితా పోలింగ్ స్టేషన్ వివరాలపై వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ ల వివరాలను చదివి వినిపించారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే కార్యాలయంలో వ్రాతపూర్వకంగా ఇవ్వాలని కోరారు. తుది ఓటర్లు జాబితాను ఈ నెల 10న కార్యాలయంలో ప్రచురింపబడునని పేర్కొన్నారు. అందులో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండమని స్పష్టం చేశారు.మండలంలో మొత్తం 69 పోలింగ్ స్టేషన్ల ఉన్నాయని తెలిపారు.ఒక్కో పోలింగ్ స్టేషన్ లో దాదాపు 700 నుంచి 750 ఓట్లు ఉన్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య, సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కురుపాటి లక్ష్మయ్య, కల్వకుంట్ల తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, జాజుల స్వామి, కర్నాటి శేఖర్, పందుల పాండరీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు

## సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్

తుంగతుర్తి మేజర్ న్యూస్ ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పార్టీలకతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని చెప్పి ఈరోజు కాంగ్రెస్ పార్టీ పేరుతో ఇందిరమ్మ కమిటీలను వేసి అర్హత లేకుండా కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇండ్లను ఇచ్చారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఆఫీస్ ముందు చేపట్టిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ



గత 15 రోజుల నుంచి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వేను నిర్వహించగా అనేక గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలైన వాకిరి ఇల్లు లేని వారికి ఇవ్వకపోవడం అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతు సాగు చేసిన పంటకు నెల దాటుతున్న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సహకార కేంద్రాలలో నిలబడితే ఒకటే బస్తా ఇస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా పంటను అంచనా వేసి సరిపడా విత్తనాలు గాని ఎరువులు గాని ముందుగానే తెప్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో చేయాలని కోరుతూ స్థానిక ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య, ముత్తయ్య, యాదగిరి, వెంకన్న, దేవరాజు, సావిత్ర, రామచంద్రు, నాగయ్య, గోవిందచారి, బాలయ్య, సత్తయ్య, వసంత, లావణ్య, రామస్వామి పాల్గొన్నారు.

# మనవతా దృక్పదం చాటుకున్న మిత్రులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధి కొయ్యల గూడెం గ్రామ పోట్ట కిరణ్ ఇటీవల మరణించారు. మిత్రునికి తోడుగా నిలవాలని పదోవ తరగతి 2008-09 బ్యాచ్ మిత్రులు కిరణ్ కుటుంబానికి 41,500 రూ॥లు పిల్లల భవిష్యత్తు కోసం బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. కార్యక్రమంలో ఎనుగు రవి, తాటి శివశంకర్, కర్ణాటి శివప్రసాద్, రానిగాని చంద్రశేఖర్ మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలసి స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్తభారత్ లక్ష్యం

హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః 2025 నాటికి క్షయరహిత సమాజం టీబీ ముక్తభారత్ లక్ష్యమని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నారు. టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక సిపిఎం



కార్యాలయ ఆవరణలో ఛాతి ఎక్స్‌రే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తెమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించు కోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్స్‌రే శిబిరంలో 115 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి నూర్జహాన్‌భేగం, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, విజయశ్రీ, మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సమస్య లేకుండా చేయండి

## అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఖమ్మం నందు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వార రావుని కలిసిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను వారికీ వివరించి అత్యధికంగా మిర్యాలగూడ నియోజకవర్గానికి యూరియా మంజూరు చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రెండు మూడు రోజుల్లో కావాల్సిన యూరియాని అందించి మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు సమస్య లేకుండా చేయాలని అదేశించడం జరిగింది.

# రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః రైతాంగానికి సరిపడా యూరియాను, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ సమావేశం కందుల వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని వెంటనే రైతులకు యూరియా కొరత తీర్చాలన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారాం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేయడం జరిగిందని, రైతాంగం యూరియా కొరకు సొసైటీల ముందు బారులుతీరి ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.అమరవరం నుండి అంజలీపురం వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎంగ్రామశాఖ కార్యదర్శి షేక్ ఖాసీం, మండల కమిటీ సభ్యులు షేక్ సైదా, తేనె సీతారాములు, కందుల వీరస్వామి,పిన్నెబోయిన లింగయ్య, వీరబాబు,షేక్ రాబియా,గోపి పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్షిప్-2025 పోటీల్లో సత్తా చాటిన గుర్రంపోడ్ లిటిల్ చాంపియన్స్ స్కూల్, విద్యార్థులు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఆదివారం నల్గొండలో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో చాంపియన్షిప్ -2025 పోటీల్లో లిటిల్ చాంపియన్స్ స్కూల్, గుర్రంపోడ్ విద్యార్థులు సత్తా చాటారు. సబ్ జూనియర్, జూనియర్ కేట గిరీలలో బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పథకాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకన్న, కడారి స్వామి, పిఈటీ నరేష్ మాస్టర్ నాగిళ్ల రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించి అవమానించిన

# కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆద్యుడు అయినటు వంటి బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీల ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనగల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా విగ్నేశ్వరుడి శోభాయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటు చేసిన వేదికలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించకపోగా విగ్నేశ్వరుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సీ ని కాంగ్రెస్ నాయకుల మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్, నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాద వేణు, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెదడుకు సంబంధించిన ఆపరేషన్ - ఇంటికే పరిమితమైన నిరుపేద

### - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం లాఠీ దెబ్బలు

### - నేడు పట్టించుకోని మునుగోడు ఎమ్మెల్యే..!



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆయన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వీరాభిమాని. ఎమ్మెల్యే రాజన్న గురించి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడిన సహించేవాడు వ్యక్తి కాదు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకు ప్రచారం చేసిన ముఖ్య కార్యకర్తల్లో ఒకరు మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన గొట్టిముక్కుల దేవేందర్. రాజగోపాల్ రెడ్డి ఎంపీగా పోటీ చేసినప్పటి నుండి మండలానికి చెందిన ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలలో దేవేందర్ ఒకరు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసిన సందర్భంలో ఆయనతో పాటే బిజెపిలోకి వెళ్లారు. బై ఎలక్షన్ లో మర్రిగూడ లో పోలింగ్ జరిగే రోజు పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌లో తీవ్రంగా గాయపడిన వ్యక్తులలో ఒకరు దేవేందర్. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరి మునుగోడు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు మండల కేంద్రంలో ప్రతి గడపగడపకు తిరిగి ప్రచారం చేసి ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. ఐదు సంవత్సరాల నుండి న్యూరాలజీకి సంబంధించిన డిసీజ్‌తో బాధపడ్డారు. ఇటీవల నొప్పి తీవ్రతరం కావడంతో దేవేందర్ తలకు హైదరాబాదులో ఆపరేషన్ చేయించుకున్నాడు. అతనికి గ్రామంలో గాని మరెక్కడ కూడా సెంటు భూమి కూడా లేదు. అతనికి ముగ్గురు ఆడపిల్లలే. అతనికి ఇల్లు లేకపోవడం వల్ల ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేశారు. ఇల్లు కూలగొట్టి ఇందిరమ్మ ఇల్లుకు అప్పులు సప్పులు చేసి బేస్మెంట్ వరకు కట్టుకున్నాడు. వైద్యులు నాలుగు నెలలు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దయనీయంగా మారిన దేవేందర్ పరిస్థితి విషయాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా పెద్దగా పట్టించుకోలేదని సమాచారం. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన దేవేందర్ పరిస్థితిని కాంగ్రెస్ శ్రేణులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.

# ఓటర్ల జాబితాల పై అభ్యంతరలు స్వీకరణ

రాజపేట, మేజర్ న్యూస్ : రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం సోమవారం మండల ప్రాదేశిక నియోజకవర్గల ఓటర్ల జాబితాల పై రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో నాగవేణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ నాయకులు, ఎంపీఓ ఎ.కిషన్, సూపరిడెంట్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభా సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



చండూర్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మరియనికేతన్ చండూరు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మండల స్థాయిలో జరిగిన క్రీడావిభాగంలో జడ్పీహెచ్ఎస్ చండూరు పాఠశాలలో జరిగిన కబడ్డీ క్రీడల్లో ద్వితీయ బహుమతిలో విజయాన్ని సాధించారు. దేశ భవిష్యత్తు చదువు ఒక్కటే కాకుండా క్రీడా విభాగంలో కూడా రాణించాలి అని, క్రీడల్లో క్రమశిక్షణ, గెలుపు ఓటములను ఒకే విధంగా తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోదించాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంలో రాష్ట్రస్థాయిలో జరిగిన వుడ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో వరుసగా సింగిల్ ఈవెంట్లో 1-గోల్డ్ మెడల్, డబుల్ ఈవెంట్లో 2-సిల్వర్ మెడల్స్ మిక్సిడివెంట్లో 1-గోల్డ్ మెడల్ సాధించారు మెడల్స్‌ను చండూరు ఎంఇఓ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్ తీసుకోవడం జరిగింది. దీనిలో ముఖ్యపాత్ర వహించింది మరియానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత, ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన, సిస్టర్స్, పాఠశాల పిటి గణేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సెక్రెటరీల సమావేశం



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీడీవో గ్రామ సెక్రెటరీల మీటింగ్లో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు వర్షాకాలంలో మన చుట్టూ ఉన్న పరిసరాలు వర్షాలతో వరదల ఉండుట వలన పరిసరాలు మొత్తం కూడా ఈగలు దోమలు పురుగులతో ఇబ్బంది పడడం జరుగుతున్నది. కావున గ్రామంలోని ప్రతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో దోమల మందును పిచికారి చేయాలని నివారణ మార్గాలను ప్రజలు తెలియపరుస్తూ వారిని జాగృతం చేయాలని కోరినారు. అదే విధంగా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ఇబ్బంది కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డాక్టర్లను సలహాలను అడిగి నివారణ ఉపాయం చేసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుజాత గ్రామాల గ్రామ సెక్రెటరీలు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా భాస్కర్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా అన్నెపు భాస్కర్‌ని రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నియామకం చేస్తూ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ ముదిరాజ్ సోమవారం నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో యువకులు పోటీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు మేడి శ్రీను, అన్నెపు హరీష్, కొలిపాక మత్స్య గిరి, గొడుగు రాము, మాశెట్టి సాయిరాం, అన్నెపు శ్రవణ్, నువ్వుల మహేష్, అన్నెపు హరిబాబు, మల్లెబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# దశదిన కర్మలో పాల్గొన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల జంగయ్య గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు.సోమవారం ఆయన కుటుంబ సభ్యులు పీఆర్‌జీ ఫంక్షన్ హాల్లో దశదిన కర్మ నిర్వహించగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి హాజరై జంగయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,ఎండి అక్బర్, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,పంజాల సత్తయ్య గౌడ్,టంటం జహంగీర్, తంతరపల్లి ప్రదీప్ గౌడ్,తాళ్ల శ్రీనివాస్ గౌడ్,తాళ్ల రాజశేఖర్ గౌడ్,కాసుల సత్య నారాయణ గౌడ్,మంగ అశోక్,లోకదాస్ ఉప్పలయ్య,శ్రీకాంత్,కుటుంబ సభ్యులు తాళ్ల రాకేష్ గౌడ్,తాళ్ల నిఖిల్ గౌడ్‌తో పాటు బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# వీరమ్మ మృతి పార్టీకి తీరని లోటు

## సత్తయ్య యాదవ్



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చౌటబాయి గ్రామానికి చెందిన సోమ నర్సిరెడ్డి, వెంకటరెడ్డి మాతృమూర్తి వీరమ్మ అకాల మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు. ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి రూ.5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జక్కని వెంకన్న, ముక్కెర మహేష్, ముంత పాపయ్య, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, తెలుసురి నరసింహ, సోమ లక్ష్మారెడ్డి, సోమ వెంకటరెడ్డి, సోమ రామిరెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి, సోమ అనంతరెడ్డి, సోమ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు వర్టూరు దళితవాడలో ఎమ్మెల్యే బీర పల్లెనిద్ర




మోటకొండూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం సాయంత్రం మండలంలోని వర్టూరు దళితవాడలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం బుధవారం ఉదయం గ్రామ ప్రజలతో కలిసి మార్నింగ్‌వాక్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దళిత వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వారికి చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. గ్రామస్తులకు అవసరమైన సహకారం అందించడంలో ఎమ్మెల్యే ముందడుగు వేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, కొంతం మోహన్‌రెడ్డి, పచ్చిమట్ల మదార్ గౌడ్, భూమండ్ల శ్రీనివాస్, మోర శ్రీనివాస్ రెడ్డి, బుగ్గ కొంరయ్య పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు



గరిడేపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి తన స్వంత ఖర్చులతో జేసీబీ ద్వారా శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం రాజారావు, ఉపాధ్యాయులు నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన రాంరెడ్డి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడైన గుత్తికొండ రాంరెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందడం పట్ల పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం సంతోషం వ్యక్తం చేశారు. కాగా గుత్తికొండ రాంరెడ్డి 1996లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి గత 25 సంవత్సరాల నుండి ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు చెట్ల పెంపకం, 40 జత స్పోర్ట్ దుస్తులను అందచేశారు. విద్యార్థులకు విద్యపై ఆసక్తి కనబరిచేలా ప్రోత్సహించడంలో ముందంజలో ఉంటూ విద్యార్థుల సర్వతోముఖావృద్ధికి తోడ్పడుతున్నారు.

# గణపతి హుండీ దక్కించుకున్న తోకల సాయి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధి తంగడపల్లి గ్రామ పెద్దమ్మ కాలనీ వాసులు నెలకొల్పిన గణనాథుని నవరాత్రులు పూజలు అందుకొని గంగమ్మ ఒడికి బయలుదేరుతున్న సందర్భంగా హుండీ వేలం కార్యక్రమం కాలనీ వాసులు నిర్వహించారు. ఈ వేలంలో భాజపా పురపాలక ప్రధాన కార్యదర్శి తోకల సాయి 8,888 రూ॥లకు గణపతి హుండీని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ కాలనీ వాసులు ఆయనను సన్మానించి హుండీని అందించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహిళలందరికి బతుకమ్మ చీరలు ఇవ్వాలని ధర్నా

తుంగతుర్తి మేజర్ న్యూస్ : మహిళలందరికి బతుకమ్మ చీరలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు తునికి లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న 2500 ఆర్థిక సహాయం, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, 12 వేల ఆత్మీయ భరోసా, కాలేజీ ఆడపిల్లలకు స్కూటీలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళలు సోమలక్ష్మి, ఇందిరమ్మ, ఉపేంద్ర, కాంతమ్మ, బొంకూరి విమల, మంజుల, మంజులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు సీతయ్య, జిల్లా నాయకులు రాములుగౌడ్, మండల నాయకులు సాయిలు, శ్రీశైలం, దాసు, వీరయ్య, దుర్గయ్య, సోమేష్, మాజీ ఎంపిటిసి నరేష్ నాయక్, వీరోజి నాయక్, రాములు నాయక్, యాదగిరి, పుణ్య నాయక్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని లడ్డు కైవసం చేసుకున్న మేరా దోస్తాన్ యూత్ సభ్యులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధి తంగడపల్లి గ్రామ పెద్దమ్మ కాలనీ వాసులు నెలకొల్పిన గణనాథుని నవరాత్రులు పూజలు అందుకొని గంగమ్మ ఒడికి బయలుదేరుతున్న సందర్భంగా లడ్డు ప్రసాదం వేలం కార్యక్రమం కాలనీ వాసులు నిర్వహించారు. ఈ వేలంలో మేరా దోస్తాన్ యూత్ సభ్యులు పాల్గొని తోకల సాయి కుమార్, కందుల నరేష్, సుర్పీల హరి కృష్ణ, వర్కల శ్రీకాంత్, రె డ్డగొని పవన్, చిత్రాల రాజు, శ్యామల అనీల్, చిత్రల లింగస్వామి, బద్రి గోపిలు 38,888 రూ॥లకు లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గోన్నారు.

# ప్రధాని మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దసరా దీపావళీ కానుకగా జీవిత ఆరోగ్య భీమా ప్రీమియంపై జీఎస్‌టీ రద్దు చేస్తు ప్రతి ఒక్కరికి ఆరోగ్య ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకొచ్చారని భాజపా పురపాలక కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో భారతీయ జనతా పార్టీ పురపాలక కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రజలకు మోదీ అందిస్తున్న దసరా, దీపావళి కానుక జీఎస్‌టి సడలింపుపై హర్షం వ్యక్తపరుస్తూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య, దూడల భిక్షం, పూర్వ జిల్లా కమిటీ కార్యదర్శులు బత్తుల జంగయ్య, ఆలె చిరంజీవి, పూర్వ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీదర్ బాబు, పురపాలక కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్ కట్ట కృష్ణ, ఉడుగు యాదయ్య, ఉడుగు వెంకటేశం, కడారి ఐలయ్య, గోశిక పురుషోత్తం, కడవేరి పాండు, ఊదరి రంగయ్య, రిక్కల సుధాకర్, ఎల్లంకి పాండు, శివప్రసాద్, వంగాల రమాకాంత్, జీ లింగస్వామి, రాజపేట అశోక్, కానుగు కోండల్, కానుగు శేఖర్, పి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై ఆర్‌డిఓకి వినతి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కరంపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పురపాలక కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఓ వెల్మ శేఖర్ రెడ్డికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పురపాలక కమిటీ కార్యదర్శి పగిళ్ళ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు సరిపడ యురియాను సరఫరా చేసి యురియా కొరత లేకుండా చూడాలని, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తున్న లబ్దిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సర్వీస్ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆర్‌డిఓను కోరారు. కార్యక్రమంలో పిల్లి శంకర్, కొండూరి వెంకటేష్, టంగుటూరి రాములు, ఉడత రామలింగం, రొండి నర్సింహ, రోశన గారి అంజయ్య, డి అంజయ్య, యు సుదర్శన్, బి యాదయ్య, డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ పాలీ క్లినిక్ హస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని ఆయుష్మాన్ పాలీ క్లినిక్ హస్పిటల్ ను తుంగతుర్తి ఎమ్యేల్యే మందుల సామేల్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్యేల్యే మాట్లాడుతూ తిరుమలగిరి కేంద్రం నందు కార్పొరేట్ తరహాలో వైద్యం అందించి తిరుమలగిరి ప్రాంత ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించాలని కోరారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ మాట్లాడుతూ తిరుమలగిరి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉన్నత ప్రమాణాలతో అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయుష్మాన్ హస్పిటల్ యాజమాన్యం గంట రవీందర్ ,కాసాబు రాజేష్ , రాజేంద్ర ప్రసాద్ , డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయక కార్మిక సంఘం ఆధ్వర్యంలో

# ఎమ్మార్వోకి మెమోరాండం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన వ్యవసాయక కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాలు నిరసనలు మెమోరాండాలు సమర్పించడం జరుగుతుంది. అందులో భాగంగానే మిర్యాలగూడ ఎమ్మార్వోకి మెమోరండం ఇవ్వటం జరిగింది కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తుందని వారన్నారు. గతంలో గ్రామాలలో పనులు లేక అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసినటువంటి సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులకు పని కల్పించాలని ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలికి రోజుకు 500 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తా ఉన్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యవసాయ కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు ను భేషరతుగా వ్యవసాయ కార్మికులకు ఇవ్వాలని ఎమ్మార్వో కి మెమోరాండం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ.రామ లింగం, పి.ఉదయ్ కుమార్, బిల్లా కనకయ్య, ఎండి.సయ్యద్, వి.ఎంకన్న, డి.లింగ నాయక్, డి.దుర్గమ్మ, వై.పద్మ,డి.శాంతి, ఎస్కే.షమీ, జగన్, డి.బుజ్జి పాల్గొన్నారు.

# మునుగోడు ఉపాధి హామీ ఇంచార్జి ఏపీఓగా ఎన్.శ్రీనివాస్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల ఉపాధి హామీ పథకం ఇంచార్జి అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఏపీఓ)గా నిదుర శ్రీనివాస్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.ప్రస్తుతం ఇంచార్జి ఏపీఓగా పని చేస్తున్న టి.ఏ ఇండ్ల నాగరాజు నుంచి బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల నిర్వహణలో పారదర్శకత, సమర్థతతో ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు. సమయానుసారం వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటానని, పనుల నాణ్యతకు ఎటువంటి విఘాతం కలగకుండా పర్యవేక్షణ కఠినతరం చేస్తానని తెలిపారు. మండలంలోని ప్రజలకు ఉపాధి హామీ పథకం మరింత ఉపయోగకరంగా మారేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్(ఈసి) జీడిమడ్ల మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఇండ్ల నాగరాజు, అలివేలు, నాగమణి, సీవోలు ఆవుల నరసింహ, జ్యోతి లు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తాం

## – ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆర్ఆర్ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలుస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మునుగోడు సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో చేపడుతున్న భూసేకరణలో దివిస్ కంపెనీ భూములను కాపాడే కుట్రలో భాగంగా పలుమార్లు అలైన్మెంట్లు మార్చారని ఆరోపించారు. దీని కారణంగా పచ్చని పంట పొలాలు చేల్కలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల పక్షాన ప్రభుత్వంతో కొట్లాడడానికి తాము సిద్ధామని తెలిపారు




.పేద రైతులు భూమిని కోల్పోతున్నారని వారి బాధలు వర్ణనాతీతం అని అన్నారు. త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా 10 రెట్ల ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రైతాంగం పట్ల బిజెపి మంత్రులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అదేవిదంగా ఈ నెల 10న నల్గొండలోని జి.ఎల్ గార్డెన్‌లో సురవరం సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈనెల 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి.లాలు, మండల కార్యవర్గ సభ్యులు గోసుకొండ లింగయ్య, మందుల పాండు, బండమీది యాదయ్య, వనం వెంకన్న, ఈధులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న, కాగితం వెంకన్న,మాదగొని సత్తమ్మ, దయాకర్, బండారు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుని పై కోతుల దాడి గాయాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : వృద్ధునిపై కోతుల దాడి ఘటన మండలంలోని గూడాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పొట్ట భిక్షమయ్య వ్యవసాయ కూలీ. రోజు వారిగా వెళుతుండగా గ్రామంలో కోట గురుజు దగ్గర కోతులు తీవ్రంగా గాయపరిచాయి.దీంతో వృద్ధునికి తీవ్ర రక్త స్రావం జరిగిందనీ తెలిపారు. ప్రధమ చికిత్స నిమిత్తం స్థానికులు అతడిని వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు 6 కుట్లు వేసి ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. వృద్ధుని పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో విపరీతమైన కోతులు, కుక్కలు ఊర్లో ఉన్నాయనీ వాపోయారు కోతులు తరచూ ఇళ్లలోకి చొరబడి వస్తువులు ధ్వంసం చేస్తున్నాయని, పిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రైతులకు సరిపడ్డ యూరియా అందించాలని ధర్నా




మోత్కూర్, మేజర్‌న్యూస్ : రైతులకు సరిపడ్డ యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత నివారించి రైతులకు సరిపడా యూరియా మార్కెట్‌లో లభించే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని, అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు, ఇల్లు కూలిపోయిన బాధితులకు సంబంధిత అధికారులతో సర్వే చేయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నర్సింహా, వల్లపు అంతయ్య, డేగ ఎర్రబాబు,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మొగుళ్ల తిరుపతిరెడ్డి, దొండ ఎల్లయ్య, దొండ రాములు, పోచం కన్నయ్య, పెండం వెంకటేశ్వర్లు,గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీనర్సయ్య,మడూరి సోమిరెడ్డి, పరశురాములు,గంగదేవి చంద్రయ్య,పుల్కరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోమయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకులు కొండ సోంమల్లు తండ్రి కొండ సోమయ్య మరణించడంతో ఆయన మృతదేహంపై సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల నాయకులు టి మేఘారెడ్డి, కె యాకూబ్ రెడ్డి, పి రమేష్, కె ప్రభాకర్ రెడ్డి,ఆర్ లక్ష్మీనర్సింహారెడ్డి, గజ్జి మల్లేష్, సిహెచ్ మహేంద్ర నాథ్, జంగ శ్రీనివాస్, సిహెచ్ సత్యం గౌడ్, ఆర్ నాగయ్య, పి విష్ణు, బి పిచ్చయ్య, ఎం అనిల్, పి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి




బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జలాల్‌పూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రాచకొండల సెక్యూరిటీ కౌన్సిల్, రాచకొండల కమీషనరేట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల వైద్య సేవల నిమిత్తం రాజకొండల కమీషనరేటు ఆధ్యర్యంలో నిర్వహించు వైద్య శిబిరంలో జలాల్‌పూర్, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాధిని ముందుగానే గుర్తిస్తే వైద్యం అందించడం సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు బసవతార హాస్పిటల్,సోలిస్ ఐకేర్,మా ఈఎన్‌టీ . స్కిన్,డెంటల్,జీనియా హస్పటల్ ఈ కార్యక్రమంలో వైద్య సేవలు అందించారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ రాచకొండ పోలీస్ కమిషనరేట్‌తో కలిసి ఛైర్మన్ సుధీర్‌బాబు ఐపియస్ మార్గదర్శకత్వంలో వైస్ ఛైర్మన్ పి. సుధాకర్ సహకారంతో సెప్టెంబర్ 8,9 తేదీలలో జరిగే హెల్త్‌క్యాంపును జరుగుతుందని క్యాంపు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రాహుల్‌రెడ్డి భువనగిరి ఏసిపీ. ఎన్ చంద్రబాబు సిఐ రూరల్,కె సత్యనారాయణ , స్థానిక ఎస్ఐ బుగ్గ శ్రీశైలం, జెడ్‌పిహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ నిర్మల జ్యోతి పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి ఘటించిన భరత్



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చౌటబాయి గ్రామానికి చెందిన సోమ వీరమ్మ అకాల మరణం చెందిందని తెలిసిన వెంటనే నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్ ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి అనిల్‌రెడ్డి, సోమ లక్ష్మారెడ్డి, సోమ వెంకటరెడ్డి, సోమ రామిరెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి, సోమ అనంతరెడ్డి, సోమ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.




# చట్టాన్ని అతిక్రమించిన నల్లగొండ పోలీసులు

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నల్గొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ ఏకపక్షంగా, బిఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు. నల్లగొండ టూ టౌన్ పోలీసులపై తీరుపై ఆయన మండిపడ్డారు. డిఎస్పిని కలిసి మాట్లాడిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిన్న రాత్రి గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన చిన్న గలాటా సందర్భంగా ఘర్షణ పడ్డ ఇరు వర్గాలు, వారు సమదాయించుకొని వెళ్ళిపోయారని అన్నారు. టూ టౌన్ సిఐ, ఎస్ఐలు నార్కట్‌పల్లికి చెందిన మట్టిపల్లి మణికంఠను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి, మేమే కేసు పెట్టామని అన్న వినకుండా బెదిరించి, రాత్రి 12 గంటల సమయంలో, టూ టౌన్ సిఐ, ఎస్ఐ, డిక్టేట్ చేస్తూ బలవంతంగా పిటిషన్ రాయించుకొన్నారని తెలిపారు. వారిపై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని చేసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసమే నల్గొండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ, నల్గొండ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, గుండెబోయిన జంగయ్య,మామిడి పద్మ, కంచర్ల విజయ రవిచంద్ర, అనిల్ ఉన్నారు.

# వికలాంగులకు పింఛను రూ.6వేలు పెంచాలి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : వృద్దులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటుఇతర పెన్షన్ దారులకు రూ.4వేలకు పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు నూతన పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిచారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.4, 6వేలు పెంచుతామని వాగ్దానం చేశారని, ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదన్నారు. చేయూత పెన్షన్లు పెంచాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో చేయూత పెన్షన్ దారుల రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురు లక్ష్మన్ కుమార్ కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని చెప్పారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, పెరిక శ్రీనివాస్, రెడ్డిమాస్ ఇందిరాచౌదరి, ఎండి హైమద్ ఖాన్, చిలుముల జలంధర్, తరి ఏడుకొండలు మాదిగ, మేడిశంకర్ మాదిగ, పోలేని యాదయ్య మాదిగ మడుపు శ్రీనివాస్ మాదిగ, ఎర్రసాని గోపాల్ మాదిగ, బొజ్జ చిన్న మాదిగ, వంగూరి ప్రసాద్ మాదిగ, మాసారం వెంకన్న మాదిగ, శ్రీను, కావలి కృష్ణ మాదిగ, నల్ల శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో ఎల్ఓసి చెక్కు అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన తిరుపెల్లి వెంకటేష్‌కు వైద్య చికిత్స నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఓసి చెక్కును బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రక్తని కృష్ణ,సిద్దగోని శ్రీకాంత్ గౌడ్,బండారి వెంకటేష్,సిద్దగోని యాద గిరి, తిరుపెల్లి ఎల్లయ్య,మహేష్,భాను,అంబటి పెద్ద మహేష్,విశాల్,శివ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన యువకుడి ప్రాణాలను కాపాడిన యశోదా ఆసుపత్రి వైద్యబృందం




నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః రోడ్డు ప్రమాదాలు ప్రాణాంతకమైన గాయాలకు దారితీస్తాయి. ముఖ్యంగా ఫీమోరల్ ఆర్టరీ చీలిపోవడం, తీవ్రస్థాయిలో ఎముకలు విరగడం వంటి సందర్భాల్లో అటువంటి అత్యవసర పరిస్థితిలో సరైన వైద్య సేవలు అందించకపోతే రోగి ప్రాణాలు పోవచ్చు లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించవచ్చు. ట్రామా, వాస్క్యులర్, ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీలో ఆశా కిరణం యశోదా ఆసుపత్రి, మలక్‌పేట అద్భుతమైన వైద్య నైపుణ్యం, సమన్వయ పూర్వక బృందం పనిద్వారా హైదరాబాద్ మలక్‌పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రంజిత్‌కుమార్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్ కిలారు. ఆర్థోపెడిక్ సర్జన్‌ల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకు చెందిన 20 ఏళ్ల మోకరాల పవన్ ప్రాణాలను కాపాడటమే కాక అతని కాలును కూడా రక్షించగలిగారు. దీనికి సంబంధించిన పూర్వ పరాలను సోమవారం స్థానిక విజయవిహార్‌లోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ల బృందంతో పాటు మేనేజర్ కార్పొరేట్ రిలేషన్స్ ఏ.వాసు కిరణ్‌రెడ్డి అనేక విషయాలను వెల్లడించారు. సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 25-05-25న జరిగిన రోడ్డు ప్రమాదంలో రోగికి ఎడమతొడ ఎముక విరగడం వలన ఫిమోరల్ ఆర్టరీ చీలిక వలన రక్తప్రసరణ ఆగిపోయి ప్రాణాంతక పరిస్థితి ఏర్పడింది. అటువంటి స్థితిలో అసలు అతని కాలు దక్కడమే చాలా కష్టం.ఆ పరిస్థితిలో రోగి కాలును కాపాడటం సాధ్యం కాదని వేరే ఆసుపత్రుల్లో డాక్టర్‌లు తేల్చిచెప్పారు. 26-05-0202న డాక్టర్ రంజిత్‌కుమార్ ఆనందసు వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్ కిలారు ఆర్థోపెడిక్ సర్జన్ ఎముకకు ఎక్స్‌టర్నల్ ఫిక్సేషన్, ఫిమోరల్ పాప్లిటియల్ బైపాస్ శస్త్రచికిత్స చేసి రక్త ప్రసరణను పునరుద్ధరించారు. 27-05-20న వౌండ్ ఎక్స్‌ప్లొరేషన్,డెబ్రైడ్‌మెంట్ చేసి ఇన్ఫెక్షన్‌ను నివారించారు.రోగి క్రమంగా కోలుకోని 4-06-2025 న డిశ్చార్జ్ అయ్యాడు. ప్లాస్టిక్ రీకన్స్ట్రక్షన్ జూన్ 2025న రోగి ఎడమ కాలులో హీలింగ్ అల్సర్‌తో తిరిగి చేరాడు. డా.వి చంద్రమౌళి కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ ఆధ్వర్యంలో స్ప్లిట్‌థిక్నెస్ స్కిన్ గ్రాఫ్ట్‌ను విజయవంతంగా చేసి 11-06-2025న రోగిని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు. ఆర్థోపెడిక్ ఫిక్సేషన్ జూలై 2025 న రోగిని మళ్లీ ఆసుపత్రిలోకి చేర్చుకుని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్‌కిలారు ఆధ్వర్యంలో 3-07-2025న టిటానియం



ఇంప్లాంట్‌తో పాటు మోకాలి మానిప్యులేషన్ విజయవంతంగా చేశారు. గాయం తగ్గి రోగి ఆరోగ్యాన్ని పుంజుకోవడంతో 4-07-2025న డిశ్చార్జ్ చేశారు. ఫలితం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే సమయానికి రోగి పరిస్థితి స్థిరంగా ఉంది. హైప్రోటీన్ డైట్, వ్యాయామాలు, కాలి కదలికలు, వాకర్ సహాయంతో నడక వంటి పునరావాస సూచనలు ఇవ్వబడ్డాయి. దీర్ఘకాలిక చికిత్స ద్వారా రోగి ప్రాణం, కాలు రెండూ రక్షించబడ్డాయి. వైద్యుల అభిప్రాయం ఇది సవాళ్లతో కూడిన ట్రామా కేసు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోగికి కాలు ఎముక విరగడం



మాత్రమే కాక ఫిమోరల్ ఆర్టరీ పూర్తిగా చీలిపోవడం వలన ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితి. వాస్క్యులర్ బైపాస్ ,ఆర్థోపెడిక్ స్టెబిలైజేషన్, ప్లాస్టిక్ రికన్స్ట్రక్షన్, చివరగా ఇంప్లాంట్ ఫిక్సేషన్ ఇవన్నీ సమన్వయంతో పనిచేయడం వలనే రోగి ప్రాణాన్ని, కాలును కూడా రక్షించగలిగాం. రోగి కోలుకోవడం ఆనందదాయకం. డాక్టర్ రంజిత్‌కుమార్ ఆనందసు కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్, మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, డాక్టర్ ప్రఫుల్‌కి లారు కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, డాక్టర్ వి.చంద్రమౌళి కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్, మలక్‌పేట యశోద సూపర్ స్పెషాల్టి ఆసుపత్రి. ఈ కేసు హైదరాబాద్ మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక ట్రామా, వాస్క్యులర్, ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీ సేవలు, క్రిటికల్‌కేర్‌క్ష్, సమగ్ర పునరావాస వైద్య సేవలకు, నైపుణ్యాలకు, నిబద్ధతకు అద్భుతమైన ఉదాహరణ. హైదరాబాద్ మలక్‌పేట యశోద ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా ఆసుపత్రి అన్ని శాఖల్లోను అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోద వైద్యబృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్‌పేట యశోద హాస్పటల్స్ డైరక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌చిదుర తెలిపారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు ఎ.వాసుకిరణ్‌రెడ్డి 9705771230, 9949998378 పేర్కొన్నారు.